# క్రీస్తు యొక్క జీవితం, 1

David L. Roper

THROUGH THE SCRIPTURES.COM

కోర్సు: క్రీస్తు యొక్క జీవితం, 1

రచయిత: David L. Roper

ఈ కోర్సు ట్రూత్ ఫర్ టుడే సిరీస్ నుండి *The Life of Christ* లో రూపొందించబడి, ట్రూత్ ఫర్ టుడే వరల్డ్ మిషన్ స్కూల్ వారిచే ప్రచురించబడినది మరియు వారి అనుమతిచే వినియోగించబడుతుంది.

కాపీ రైట్ © 2001–2002, 2015

సమస్త హక్కులు మావే. ప్రచురణ కర్త యొక్క అనుమతి ముందుగా తీసుకొనకుండా ఈ పాఠ్య పుస్తకంలోని ఏభాగమును ఎటువంటి రూపములోను పునరుత్పత్తి చేయకూడదు.

ఈ ఎలక్ట్రానిక్ విద్యా పనిముట్టులో వినియోగించబడిన తెలుగు ఒ.వి. ఎలక్ట్రానిక్ లేఖనభాగము బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా వారి అనుమతిచే వినియోగించబడినది.

# ముఖ్య గమనిక

## ఇది ఒక్కరే ఉపయోగించవలసిన ఉత్పత్తి.

ThroughTheScriptures.com కోర్సు విద్యార్థిగా, ఈ డిజిటల్ పుస్తకమును మీ కోర్సులో భాగముగా మరియు కోర్సు తదుపరి మీ వ్యక్తిగత వినియోగము కొరకు ఉపయోగించుటకు మీకు అనుమతి ఇవ్వబడినది. **ఈ టెక్స్ట్ యొక్క భాగములను ఏ రూపములోను ఇతరులతో పంచుకొనుటకు మీకు అనుమతి ఇవ్వబడలేదు.**

ఈ ఫైలు మీ పేరు మరియు ఇ-మెయిల్ చే డిజిటల్ గా గుర్తించబడినది. **ఒకవేళ మీరు ఇతరులతో పంచుకొనిన యెడల, అమ్మిన, ఇచ్చిన, లేదా పంచిపెట్టిన యెడల, మీ విద్యార్థి అకౌంట్ తొలగించబడవచ్చును.**

మీ వ్యక్తిగత ఉపయోగం నిమిత్తం ఈ టెక్స్ట యొక్క కాపీలు తయారు చేసికొనుటకు మీకు అనుమతి ఇవ్వబడింది. ఏదైనా తప్పు జరుగుట లేదా కంప్యూటర్ పాడైపోవుట వలన వీటిని కోల్పోకుండా ఉండుటకు ముందు జాగ్రత్తగా ఈ టెక్స్ట యొక్క ప్రతులు ఎక్కువ స్థలములలో భద్రపరచు కొనవలెనని మా సలహ.

# నాలుగు సువార్త రచనలు

## మత్తయి, మార్కు, లూకా, యోహాను

క్రొత్త నిబంధనలోని తొలి నాలుగు పుస్తకాలను మనం చదువనారంభించాం. వాటిలో ప్రతి ఒక్కటి దాని లేఖకుని పేరుతో ఉంది.

మత్తయి – సుంకరియై ఉండి, తరువాత ప్రభువు యొక్క అపొస్తలుడయ్యాడు.

మార్కు – కార్యగ్రంథంలో జాన్ మార్క్ అనబడ్డాడు. అపొస్తులుల కాలంలో ఒక యువక సువార్తికుడు.

లూకా – వైద్యుడైన లూకా, పౌలుతో ఆయా సువార్త ప్రయాణాలలో పాల్గొన్నాడు, రోముకు కూడ.

యోహాను – గతంలో చేపలు పట్టేవాడు, తరువాత "ప్రియమైన" అపొస్తలుడయ్యాడు.

తరువాత ఈ సంచికలో మత్తయి, మార్కు, లూకా, యోహానుల రచనలను ప్రత్యేకంగా చదువుతాం. అయితే ప్రస్తుతానికి వాటన్నిటిని మొత్తంగా ఆలోచిద్దాం.

### ఒకే కథకు నాలుగు వివరణలు

మత్తయి, మార్కు, లూకా, యోహానులు "నాలుగు సువార్తలని" తరచుగా పిలుస్తారు గాని, వాస్తవానికి అవి ఒకే సువార్తకు నాలుగు వివరణలైయున్నాయి.[1]

మొదటి మూడు రచనలను "సినాప్టిక్ గాస్పల్స్" అని సాధారణంగా పిలుస్తారు. "చూచు లేక పరిశీలించు" అనే అర్థమిచ్చుదానితో "కలిపి" అనే పదం ఏకమై "synop-tic" అయ్యింది. అందును బట్టి "synoptic" అంటే, "కలిపి చూడడం" అనే అర్థం వస్తుంది. మొదటి మూడు రచనలను "సినాప్టిక్ గాస్పల్స్" అని పిలిచింది ఎందుకంటే, ప్రభువైన యేసును గూర్చి అవి ఒకే విధమైన భావాలను వ్యక్తపరచుతాయి. అవన్నీ దరిదాపుగా క్రీ. శ. 70లో యెరూషలేము నాశనానికి ముందే వ్రాయబడినవి.

యోహాను రచన కొన్ని సార్లు "ది ఆటోపిక్ (స్వయం దృష్టి) గాస్పల్" అని పిలుస్తారు.[2] ఎందుకంటే, అది తక్కిన మూడింటికి భిన్నమైన పంథాలో నడుస్తుంది. క్రీ. శ. 90ల్లో, మొదటి శతాబ్దపు ముగింపు కాలంలో, మొదటి మూడింటికి చాలా కాలం తరువాత యోహాను సువార్త రచన రాయబడియుండవచ్చు.

### నాలుగు వివరణలు ఎందుకు?

ఒకే కాలాన్ని వర్ణించే, ఒకే కథకు దేవుడు నాలుగు రచనలను యివ్వవలసిన

అవసరమేమి? లేఖనాల్లో, తక్కిన చరిత్ర కాలాలను వివరించడానికి ఒకటికంటె ఎక్కువ రచనలు ఉన్న మాట వాస్తవమే (మొదటి సమూయేలునుండి 2 రాజులువరకుగల అనేక విషయాలు 1, 2 దినవృత్తాంతాలలో తిరిగి చెప్పబడ్డాయి), అయితే ఒకే కథను గూర్చి నాలుగు వివరణలు యివ్వడం అసాధారణం.

సంఘారంభ చరిత్రలో, నాలుగు వివరణలు ఎందుకో మనుష్యులు ఊహించారు. అందులో ఒక ఊహ ఏమంటే “నాల్గు మానవ సంఖ్య” (కు గురుతు). ఈ ప్రత్యేకమైన సంఖ్యను దేవుడు ఎందుకు నిర్ణయించాడో మనకు తెలియదు. అయితే అధిక సంఖ్యలో ఆయన ప్రేరేపించిన వాస్తవాలు పలు విషయాలను తెలియజేస్తుంది:

(1) క్రీస్తు గాథ ఎంత ముఖ్యమయ్యిందో నాలుగు వివరణలు చూపుతున్నాయి.

(2) క్రీస్తు గాథ అధికార పూర్వకమయిందిగా ఒప్పించడానికి నాలుగు వివరణలు అవసరమయ్యింటాయి. “ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాటయు స్థిరపరచ బడవలెనని” మోషే తెలియజేశాడు (ద్వితీయో. 19:15బి). నలుగురి సాక్ష్యం అంతకంటెను శ్రేష్ఠమైనది.

(3) క్రీస్తు బహు ముఖ స్వభావాన్ని నాల్గు రచనలు బయలుపరచుచున్నాయి. ఒకే రచయిత దాదాపుగా ఆయనకు న్యాయం చేకూర్చలేకపోయి ఉండవచ్చు.

> లండన్‌లోని నేషనల్ గేలరీలో, చార్లెస్ I యొక్క మూడు వర్ణనలు ఒకే నార గుడ్డమీద చిత్రించబడ్డాయి. ఒకదానితో అతని తల కుడివైపుకు త్రిప్పబడియుంది; యింకోదానిలో ఎడమకు త్రిప్పబడియుంది, మధ్యలో సంపూర్ణ ముఖ రూపము చిత్రింపబడియుంది. దీని తయారీ కథ అది. రోమా శిల్పియైన బెర్నిని, రాజు నడుముకు పైతట్టుగల దేహ భాగాన్ని చెక్కడాన్ని వీలు కలిగేలా వాన్ డైక్ దాన్ని చిత్రించాడు. ఆలాగు పొందిన మనో ముద్రణలను చేర్చి, “మాట్లాడే” పోలికను బెర్నిని రూపించగలిగాడు. ఒకే దృష్టి సరిపోయి ఉండేది కాదు.
>
> సువార్తలు ఈ రూప చిత్రాలను యివ్వడంలో నిజమైన ఉద్దేశం అలాటిదే అయ్యుండవచ్చు. ఇందులోని ప్రతి ఒక్కటి ఈ భూమి మీద ప్రభువు జీవితాన్ని వేరు వేరుగా తెలుపుతుంది. అవన్నీ కలిస్తే మనకు సంపూర్ణమైన రూప చిత్రం వచ్చింది. ఆయన రాజుగా ఉన్నాడు, కాని ఆయన పరిపూర్ణమైన సేవకుడుగా కూడా ఉన్నాడు. ఆయన మనుష్యకుమారుడు, అయినా సరే ఆయన దేవుని కుమారుడన్న సంగతి మనం మరచిపోకూడదు.[3]

## నాలుగు వివరణలను పోల్చుట

ఆ నాలుగు వర్ణనలలోను ప్రాథమికమైన ఒకే ఉద్దేశముంది – యేసును బయలుపరచుట – అయితే ప్రతిదీ విభిన్నమైన దృష్టితో రాయబడింది. వేర్వేరు శ్రోతలను మనస్సులో ఉంచుకొని ఈ పని చేసియుండవచ్చు.[4] ఈ క్రింద యివ్వబడిన చార్టు నాలుగు సువార్త రచనలను పోల్చుతుంది.

మత్తయి ప్రాథమికంగా యూదులకు వ్రాయబడినట్టుంది. “దావీదు కుమారుడు” (మత్తయి 1:1) వంటి యూదులకు పరిచయమైన పదాలను, పాత నిబంధనలోనుండి వందకు పైగా లేఖన భాగాలను మత్తయి కోట్ చేస్తుంది. రాజ్యమును స్థాపింప వచ్చిన

రాజుగా అది ప్రభువైన యేసును చిత్రిస్తుంది. "రాజ్యము" అనే పదం ఈ రచనలో ఏభైయయిదు సార్లు కన్పిస్తుంది. యేసు మెస్సీయా అనే విషయం మీద యిది ఎక్కువ ఒత్తి పలుకుతుంది. మరియు ఆయన బోధలు, ఆయన రాజ్యము – ఆయన అధికారము అనేవాటిపై ఎక్కువ ప్రాధాన్యత యిందులో యివ్వబడింది.[5]

మత్తయికి వేరుగా, మార్కు యూదులు కాని శ్రోతలకు వ్రాసినట్టు కన్పిస్తాడు. అన్యజనులకు ఎక్కువ ఆసక్తిని కనుపరచని, వంశావళివంటి సంగతులను మార్కు తొలగించాడు. యూదుల ఆచార వ్యవహారాలను ప్రస్తావించినప్పుడు, అతడు వివరించాడు. మార్కు రోమీయులకు రాసియున్నట్టు అనేకమంది రచయితలు తలంచారు.[6] ఇతర రచయితలు గ్రీకు పద ప్రయోగాలు చేసిన చోట, కొన్నిసార్లు యితడు లాటిన్ పదాలను వాడాడు. అలెగ్జాండ్రియావాడైన క్లెమెంతు ప్రకారం (క్రీ.శ. 150-215), పేతురువలన అతడు విన్నదానిని అనుసరించి క్రీస్తు యొక్క జీవితాన్ని రాయుమని రోములోని క్రైస్తవులు మార్కును అడిగారట.[7] ప్రభువు బోధించిన వాటికంటెను ఆయన చేసిన కార్యాలపట్ల మార్కు ఎక్కువ శ్రద్ధను చూపినట్టున్నాడు. అతడు యేసును యితరులకు సహాయం చేసిన సేవకునిగా చిత్రించాడు (మార్కు 10:45). ప్రభువు యొక్క అద్భుతాలను అతడు ఎక్కువగా నొక్కి చెప్పాడు. ఎందుకంటే, వాటియందు ప్రజలకొరకైన ప్రభువు యొక్క ప్రేమ, ఆయన శ్రద్ధ గోచరమౌతుంది.

మార్కువలె లూకా కూడా యూదేతర శ్రోతలకు వ్రాసినట్టున్నాడు. ఏదియెలాగున్నా, సాధన దృష్టిగల రోమీయులకు మార్కు యొక్క వివరణ ఉద్దేశింపబడియుండగా, లూకా యొక్క వర్ణన జ్ఞానతత్వంగలవారికిని, విద్యార్థికిని ఉద్దేశింపబడినట్టుంది. గ్రీకు శ్రోతలు లూకా మనస్సులో ఉన్నట్టు అనేకులు తీర్మానించారు. అతని వివరణ ప్రభువైన యేసును "మనుష్య కుమారుడు" గా తెలిపింది (లూకా 19:10). మరియు ఆయన పరిపూర్ణమైన మానవత్వంపై అది నొక్కి పలికింది.

యోహాను రచన తక్కిన మూడింటి తరువాత రాయబడి స్వంత ముద్రను కలిగి ఉంది. ప్రభువైన యేసు స్వభావాన్ని గూర్చి తప్పుడు భావనలు కల్పించి, విశ్వాసులను తబ్బిబ్బు చేస్తున్నట్టున్నారు. యేసును "దేవుని కుమారునిగా" యోహాను వర్ణించి, ఆయన దేవత్వాన్ని అతడు నొక్కి చెప్పాడు (యోహాను 20:31).

మత్తయి రచన నేడు బైబిలు విద్యార్థులకును, సామాన్య వ్యక్తులకును, లూకా పండితులకు, ఆలోచనా కర్తలకు, ఆదర్శప్రాయులకు, సత్యాన్ని వెదకేవారికిని వర్తిస్తాయి. మరోవైపు, యోహాను "సార్వత్రిక సువార్త" అని పిలువబడింది, అది ప్రజలందరికి అన్ని కాలాలకు వర్తిస్తుంది.

పైగా, మత్తయి ఉద్దేశం యేసును వాగ్దానం చేయబడిన రక్షకుడుగాను, మార్కు శక్తిమంతుడగు రక్షకుడుగాను, లూకా పరిపూర్ణమైన రక్షకుడుగాను, యోహాను వ్యక్తిగతమైన రక్షకుడుగాను వర్ణించాయని మనం చెప్పవచ్చు. ఈ వ్యత్యాసాలను మనం చేసేటప్పుడు, ఈ రచనలలోని ప్రతి యొక్క దాని అంతిమ ఉద్దేశం ఒక్కటేయనే వాస్తవాన్ని విస్మరింపకూడదు: *యేసుని గూర్చిన రక్షణ జ్ఞానానికి మనుష్యులందరిని తెచ్చుటయే* వాటి ఉద్దేశమైయుంది.

## ఆ నాలుగు రచనలు వివరించేది ఏమి?

సువార్త రచనలకు “జీవిత గాథ” అనే పదం కొన్నిసార్లు ఉపయోగింపబడుతుంది, ఖచ్చితంగా చెప్పాలంటే ఈ నాలుగు రచనలు జీవిత చరిత్రలు కావు. కాని, అవి “ఉపదేశపు వివరణలు.” (“Didactic” అనేది “ఉపదేశము” అని అర్థమిచ్చే గ్రీకు పదంనుండి వచ్చింది). ఈ రచనలు జీవిత చరిత్రలు కాదనడానికి యిక్కడ కొన్ని కారణాలు యివ్వబడ్డాయి.

(1) ప్రభువైన యేసు జీవితమంతటిని సమగ్రంగా పరిశీలించే ప్రయత్నాన్ని అవి ఎన్నడూ చేయలేదు. మొదటి ముప్పై సంవత్సరాలు దాదాపుగా ఖాళీ అన్నట్టే. పైగా, రచనల్లో మూడింట ఒకటికంటెను ఎక్కువ భాగం ఒకే సంఘటనకు (యేసు మరణానికి) సంబంధించినదిగా ఉంది. ఆయన జీవితానికి సంబంధించి, పన్నెండు, ముప్పై సంవత్సరాలకు మధ్య ఏ సంభవం రికార్డు చేయబడలేదు. ఎవరైనా నా జీవిత కథను వ్రాయబూని, పన్నెండు – ముప్పై సంవత్సరాల మధ్య సంగతులను విడిచిపెట్టినట్టయితే, నేను నా భార్యను ఎలా కలుసుకున్నానో, నేను ఎందుకు సువార్త ప్రకటించ తీర్మానించు కున్నానో తెలిసే అవకాశముండదు. పైగా నా వివాహం రికార్డుగాని, నా పని ఆరంభంకాని, లేక నా పిల్లల పుట్టుకగాని అందులో ఉండదు. ఆలాటిది బహు వింతైన జీవిత చరిత్రగా ఉంటుంది, కదూ!

(2) ఆ రచనలు ప్రాథమికంగా చరిత్ర ననుసరించి కాలక్రమ పద్ధతిలో నడిచినా, – అంటే జననము, బాల్యము, బాప్తిస్మము, మరణము, పునరుత్థానమనేవి ఆ క్రమంలో దాఖలైనా, చారిత్రక క్రమము లేఖకులకు ముఖ్యం కాదు. కొన్ని సత్యాలను నొక్కి పలకడానికి తరచు ఏకంగా సమకూర్చిన సంఘటనలే.

(3) లేఖకులలో ఎవరును ప్రభువైన యేసుని భౌతిక ఆకారాన్ని వర్ణించలేదు. జీవిత చరిత్రను రచించిన వారిలో అలా రాయని వారెవరు?

ఆ నాలుగు పుస్తకాలు ఉపదేశ వివరణలైనందున, ఈ రచనల వివరాలు కలిపి ఒకే రచనగా (“ఐక్యపరచ”) కుదరదు. ఏదియెలాగున్నా, ముందుగా ప్రస్తావించినట్టే, అలాటి ప్రయత్నంలో విలువ ఉంటుంది. క్రీస్తు కథనానికి ఆ నాలుగు రచనల్లో ఒక్కొక్కటి ఇచ్చే సందేశాన్ని ఈ క్రింది పటంలో చూడవచ్చు.

సినాప్టిక్ రచనలు ప్రాథమికంగా అదే విషయాన్ని వివరిస్తూ ఉన్నాయి. యోహాను రచనయైతే ముఖ్యంగా ఎక్కువ సమాచారాన్ని చర్చిస్తుంది. అదే కాలానికి సంబంధించిన సంగతులను చర్చించినా, మత్తయి, మార్కు, లూకాలకు భిన్నమైన విషయాన్ని సాధారణంగా వివరిస్తుంటుంది. యోహాను రచన, ప్రభువైన యేసు యొక్క జననము, ఆయన బాప్తిస్మము, శోధింపబడడం, కొండమీద ప్రసంగం, ఉపమానాలు, రూపాంతరము, ప్రభురాత్రి భోజనపు స్థాపన, గెత్సేమనేలోని వేదన అనే విషయాలను విడిచిపెట్టగా, వీటన్నిటిని సినాప్టిక్ గాస్పల్స్ చర్చించాయి.

ప్రభువైన యేసు మరణం, సమాధి, పునరుత్థానాలనేవి తప్ప, కేవలం కొన్ని సంగతులు మాత్రమే నాలుగు రచనలలో దాఖలు చేయబడ్డాయి. నాలుగు సువార్త రచనలు ఏ